रजिस्ट्री सं. डी- २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price : Rs. 5=00 Paise
మూల్యము : రూ. 5=00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

सं १ नईदिल्ली सोमवार १२ नवम्बार, २००७/३० असवीयुजा संण्ड १४
No. 1 New Delhi Monday 12 November, 2007/30 Aashviuja Vol. 14
సంఖ్య 1 న్యూఢిల్లీ సోమవారము 12 నవంబర్, 2007/30 ఆశ్వీయుజ సంపుటము 14

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 5th June, 2007/20 Adika Jaista, 1929 Sarvajith

The Translations in Telugu of the following Acts namely:-

(1) The Poisons Acts, 1919 (Act No. 12 of 1919); (2) The Maternity Benefit Act, 1961 (Act No. 53 of 1961); (3) The Contempts of Court Act, 1971 (Act No. 70 of 1971); (4) The Cable Television Networks Act, 1995 (Act No. 7 of 1995) and (5) The Technological Development Board Act, 1995 (Act No. 44 of 1995) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా:-

(1) విషముల చట్టము, 1919 (1919 లోని 12వ చట్టము); (2) ప్రసూతి ప్రయోజన చట్టము, 1961 (1961 లోని 53వ చట్టము); (3) న్యాయస్థాన ధిక్కార చట్టము, 1971 (1971 లోని 70వ చట్టము); (4) కేబులు టెలివిజన్ నెట్‌వర్కుల (క్రమబద్ధీకరణ) చట్టము, 1995 (1995 లోని 7వ చట్టము) మరియు (5) సాంకేతిక విజ్ఞానాభివృద్ధి బోర్డు చట్టము, 1995 (1995 లోని 44వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# న్యాయస్థాన ధిక్కార చట్టము, 1971

## (1971 లోని 70వ చట్టము)

(24 డిసెంబరు, 1971)

**న్యాయస్థాన ధిక్కారములను శిక్షించుటలో కొన్ని న్యాయస్థానములకు గల అధికారములను నిర్దిష్టపరచుటకును పరిమితపరచుటకును మరియు వాటికి సంబంధించిన ప్రక్రియను క్రమబద్ధపరచుటకును అయిన చట్టము.**

భారత గణరాజ్యము యొక్క ఇరువది-రెండవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:

సంగ్రహనామము, మరియు విస్తరణ.

1. (1) ఈ చట్టమును న్యాయస్థాన ధిక్కార చట్టము, 1971 అని పేర్కొన వచ్చును.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును:

అయితే ఈ చట్టపు నిబంధనలు సర్వోన్నత న్యాయస్థాన ధిక్కారమునకు సంబంధించియున్నంతమేరకు తప్ప, జమ్మూ-కాశ్మీరు రాజ్యమునకు ఈ చట్టము వర్తించదు.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భమును బట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,—

(ఎ) "న్యాయస్థాన ధిక్కారము" అనగా సివిలు ధిక్కారము గాని క్రిమినలు ధిక్కారముగాని అని అర్థము;

(బి) "సివిలు ధిక్కారము" అనగా ఒక న్యాయస్థానము యొక్క ఏదైన తీర్పు, డిక్రీ, ఆదేశము, ఉత్తరువు, రిట్ లేక ఇతర ఆదేశికను బుద్ధిపూర్వకముగ పాటించకుండుట, లేక ఒక న్యాయస్థానమునకు ఇచ్చిన వచనమును బుద్ధిపూర్వకముగా ఉల్లంఘించుట అని అర్థము;

(సి) "క్రిమినలు ధిక్కారము" అనగా ఏదైన విషయమును (పలికినట్టి గాని వ్రాసినట్టిగాని మాటల ద్వారా లేక సంజ్ఞల ద్వారా, లేక దృశ్యరూపణము ద్వారా లేక అన్యథా) ప్రచురించుట అని అర్థము లేక—

(i) ఏ న్యాయస్థానమునకైనను కళంకమునాపాదించు లేక కళంకము నాపాదింపజూపు, లేక, ప్రాధికారమును కించపరచు లేక కించపరచజూపు; లేక

(ii) ఏదైన న్యాయిక చర్యయొక్క యథోచితానుక్రమమును భంగ పరచు లేక అందు జోక్యముజేసుకొను లేక జోక్యముజేసుకొనజూపు; లేక

(iii) న్యాయపాలనలో ఏదైన ఇతర రీతిగ జోక్యము కలుగజేసుకొను లేక జోక్యముజేసుకొనజూపు లేక దానిని అటంకపరచు లేక అటంకపరచజూపు;

ఏదైన ఇతర కార్యము, అది ఏమైనప్పటికిని, చేయుట అని అర్థము;

(డి) "ఉన్నత న్యాయస్థానము" అనగా ఏదేని రాజ్యమునకు లేక సంఘ రాజ్యక్షేత్రమునకుగల ఉన్నత న్యాయస్థానము అని అర్థము, మరియు ఇందు ఏదైన సంఘ రాజ్యక్షేత్రములోగల న్యాయిక కమీషనరు న్యాయస్థానము కూడ చేరియుండును.

ఏదేని విషయము యొక్క నిర్దోష ప్రచురణ మరియు పంపిణీ ధిక్కారము కాకుండుట.

3. (1) ఒక వ్యక్తి దేనినైనను ప్రచురించు సమయమున చర్య పెండింగులో ఉన్నదని విశ్వసించుటకు అతనికి యుక్తమైన ఆధారములులేనిచో, ఆ సమయమున పెండింగులో ఉన్న ఏదైన సివిలు లేక క్రిమినలు చర్యకు సంబంధించి న్యాయాను క్రమములో జోక్యము కలుగజేసికొను లేక జోక్యము కలుగజేసికొనజూపు లేక దానిని ఆటంకపరచు లేక ఆటంకపరచజూపు ఏ విషయమునైనను (పలికినట్టిగాని, వ్రాసినట్టి గాని మాటల ద్వారా లేక సంజ్ఞల ద్వారా లేక దృశ్యరూపణము ద్వారా లేక అన్యథా) అతడు ప్రచురించినాడను ఆధారముపై న్యాయస్థాన ధిక్కారమునకు దోషికారాడు.

(2) ఈ చట్టములో లేక తత్సమయమున అమలునందున్న ఏదైన ఇతర శాసనములో అందుకు విరుద్ధముగా ఏమియున్నప్పటికిని, ప్రచురించు సమయమున పెండింగులోలేని ఏదైన సివిలు లేక క్రిమినలు చర్యకు సంబంధించి ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొనబడిన ఏదైన అట్టి విషయమును ప్రచురించుటను న్యాయస్థానపు ధిక్కారముగ భావించరాదు.

(3) ఒక వ్యక్తి, ఉపపరిచ్ఛేదము (1)లో పేర్కొనబడినట్టి ఏదైన విషయమును కలిగియున్న ప్రచురణను అతడు పంపిణీచేసినాడను ఆధారముపై, దానిని పంపిణీచేయు సమయమున పైన చెప్పినట్లు ఏదైన అట్టి విషయమును కలిగి యున్నదని లేక కలిగియుండుటకు వీలున్నదని విశ్వసించుటకు అతనికి యుక్తమైన ఆధారమేదియులేనిచో, అతడు న్యాయస్థాన ధిక్కారమునకు దోషికారాడు:

అయితే ఈ ఉపపరిచ్ఛేదము ఈ క్రింది వాటి పంపిణీ విషయమున వర్తించదు--

1867లో 25. (i) ప్రెస్సు మరియు పుస్తకముల రిజిస్ట్రీకరణ చట్టము, 1867 లోని 3వ పరిచ్ఛేదములో గల నియమములకు అనుగుణముగా కాక అన్యథా ముద్రించబడిన లేక ప్రచురించబడిన ఏదైన ప్రచురణ అగు పుస్తకము లేక పత్రిక;

(ii) సదరు చట్టపు 5వ పరిచ్ఛేదములో గల నియమములకు అనుగుణముగా కాక అన్యథా ప్రచురింపబడిన ఏదైన ప్రచురణ అగు వార్తాపత్రిక.

<u>విశదీకరణ</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము ఒక న్యాయిక చర్య--

(ఎ) ఈ క్రింది దశలలో పెండింగులో ఉన్నదని చెప్పబడును--

(ఏ) సివిలు చర్య సందర్భములో, దావాపత్రమును ఫైలు చేయుట ద్వారా లేక అన్యథా అది ఆరంభించబడినపుడు,

1898 లోని 5వది. (బీ) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 క్రింది లేక ఏదైన ఇతర శాసనము క్రింది క్రిమినలు చర్య సందర్భములో--

(i) అది అపరాధము చేయుటకు సంబంధించినదైనపుడు, నిందితునిపై చార్జిషీటు లేక చలానా ఫైలు చేయబడినపుడు, లేక న్యాయస్థానము సందర్భాను సారముగ సమను లేక వారంటును జారీచేసినపుడు, మరియు

(ii) ఏదైన ఇతర సందర్భములో, న్యాయస్థానము ఆ చర్య సంబంధించియున్న విషయమును సంజ్ఞానము చేసినపుడు; మరియు

సివిలు లేక క్రిమినలు చర్య సందర్భములో, అది ఆకర్ణించబడి అంతిమముగా నిర్ణయించబడువరకు పెండింగులో కొనసాగుచున్నట్లు భావించబడవలెను,

అనగా, అపీలు లేక పునరీక్షణ అర్హమైన సందర్భములో, అపీలు లేక పునరీక్షణ ఆకర్ణించబడి, అంతిమముగా నిర్ణయించబడునంతవరకు లేక, అపీలుగాని పునరీక్షణ గాని చేయబడినపుడు, అట్టి అపీలుకు లేక పునరీక్షణకు విహితపరచబడిన కాలపరిమితి ముగియువరకు పెండింగులో ఉన్నదని చెప్పబడును.

(బి) ఆకర్ణించబడి, అంతిమముగా నిర్ణయించబడినట్టి ఏదేని సివిలు లేక క్రిమినలు చర్య, అందలి డిక్రీ, ఉత్తరువు లేక దండనోత్తరువు యొక్క అమలు కొరకైన చర్యలు పెండింగులో ఉన్నవను సంగతి కారణమాత్రముననే పెండింగులో ఉన్నట్లుగా భావించబడరాదు.

ఉచితమైన మరియు సరియైన న్యాయిక చర్యను గూర్చిన రిపోర్టు ధిక్కారము కారాదు.

4. 7వ పరిచ్ఛేదములో గల నిబంధనలకులోబడి, ఒక న్యాయిక చర్యను లేక అందలి ఏదైన దశను గూర్చిన ఉచితమైన, మరియు సరియైన రిపోర్టును ప్రచురించుటకై ఒక వ్యక్తి న్యాయస్థాన ధిక్కారమునకు దోషికారాదు.

న్యాయిక కార్యమును గూర్చి ఉచితమైన విమర్శ ధిక్కారము కారాదు.

5. ఆకర్ణించబడి, అంతిమముగా నిర్ణయించబడిన ఏదైన కేసుయొక్క గుణాగుణములపై చేసినట్టి ఉచితమైన ఏదేని విమర్శను ప్రచురించినందుకు ఒక వ్యక్తి న్యాయస్థాన ధిక్కారమునకు దోషికారాదు.

ధిక్కారము కానపుడు అధీనస్థ న్యాయస్థానముల పీఠస్థ అధికారులపై ఫిర్యాదు.

6. ఒక వ్యక్తి ఏదైన అధీనస్థ న్యాయస్థానములోని పీఠస్థ అధికారికి సంబంధించి--

(ఏ) ఏదైన ఇతర అధీనస్థ న్యాయస్థానమునకు, లేక

(బి) ఏ ఉన్నత న్యాయస్థానమునకు, అది అధీనస్థమై ఉన్నదో దానికి సద్భావపూర్వకముగా ఎవరేని వ్యక్తి చేసిన ఏదైన కథనము విషయములో, అతడు న్యాయస్థాన ధిక్కారమునకు దోషికారాదు.

<u>విశదీకరణ</u>:- ఈ పరిచ్ఛేదములో, "అధీనస్థ న్యాయస్థానము" అనగా ఒక ఉన్నత న్యాయస్థానమునకు అధీనస్థమైయున్న ఏదైన న్యాయస్థానము అని అర్థము.

కొన్ని కేసులలో తప్ప, ఛాంబర్లలో లేక గుట్టుగా జరిగిన చర్యలకు సంబంధించిన సమాచార ప్రచురణ ధిక్కారము కాదు.

7. (1) ఈ చట్టములో ఏమియున్నప్పటికిని, ఈ క్రింది సందర్భములలో తప్ప ఛాంబర్లలో లేక గుట్టుగా ఉపవిష్టమైన ఏదైన న్యాయస్థానము సమక్షములో జరిగిన న్యాయిక చర్యయొక్క ఉచితమైన మరియు సరియైన రిపోర్టును ప్రచురించినందున ఒక వ్యక్తి న్యాయస్థాన ధిక్కారమునకు దోషికారాదు, అవేవనగా,--

(ఏ) తత్సమయమున అమలునందున్న ఏదైన అనుశాసనములోని నిబంధనలకు ఆ ప్రచురణ విరుద్ధముగానున్నయెడల;

(బి) న్యాయస్థానము, పబ్లికు పాలసీ ఆధారముపై లేక తమయందు నిహితమైన ఏదైన అధికారమును వినియోగించి, ఆ చర్యకు సంబంధించిన సమాచారమునంతటినీ లేక ప్రచురించబడినట్టి వర్ణనగల సమాచారమును ప్రచురించుటను అభివ్యక్తముగా నిషేధించినయెడల;

(సి) ప్రజా శాంతిభద్రతలకు లేక రాజ్య భద్రతకు సంబంధించిన కారణము కొరకై న్యాయస్థానము ఛాంబర్సులో లేక గుట్టుగా ఉపవిష్టమైనయెడల, ఆ చర్యలకు సంబంధించిన సమాచారమును ప్రచురించుట;

(డి) ఏ సమాచారము ఒక రహస్య ప్రక్రియకు, ఆచూకితీయుటకు లేక కనుగొనుటకు సంబంధించినదో ఆ సమాచారము చర్యలలోని వివాదాంశమైయున్న యెడల దానిని ప్రచురించుట.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఉన్న నిబంధనలకు భంగము కలుగకుండా, న్యాయస్థానము పబ్లికు పాలసీ ఆధారముపై, లేక ప్రజా శాంతిభద్రతలకు లేక రాజ్య భద్రతకు సంబంధించిన కారణము కొరకై లేక అది రహస్య ప్రక్రియయై, ఆచూకి తీయుటకు లేక కనుగొనుటకు సంబంధించిన సమాచారమును కలిగి యున్నదను ఆధారముపై, లేక దానియందు నిహితమైయున్న ఏదేని అధికారమును వినియోగించి ప్రచురించుటను అభివ్యక్తముగా నిషేధించిననే తప్ప, ఛాంబర్సులో లేక గుట్టుగా ఉపవిష్టమైన న్యాయస్థానపు ఉత్తరువు యొక్క పాఠమునుగాని అందలి ఏదేని భాగమునుగాని లేక ఉచితమైన మరియు సరియైన ఆ ఉత్తరువు సంక్షిప్తమునుగాని ప్రచురించినందులకు న్యాయస్థాన ధిక్కారమునకు ఒక వ్యక్తి దోషికారాదు.

ఇతర ప్రతి వాదములకు భంగము కలుగకుండుట.

8. ఈ చట్టములో నున్నదేదియు న్యాయస్థాన ధిక్కారమునకైన ఏదైన చర్యలో చెల్లెడి ప్రతివాదమై ఉండియుండెడి ఏదైన ఇతర ప్రతివాదము ఈ చట్టము లోని నిబంధనల కారణమాత్రముననే అందుబాటులో లేకుండ పోయినదని అర్థము గర్భితమైయున్నట్లు అన్వయించబడరాదు.

చట్టము, ధిక్కారపు పరిధిని విస్తృతపరచునట్లు అర్థము గర్భితము కారాదు.

9. ఈ చట్టములోనున్నదేదియు, ఈ చట్టము ద్వారా కాక అన్యథా అట్లు శిక్షించదగినవి కానటువంటి ఏదైన పాటింపమి, ఉల్లంఘన, ప్రచురణ లేక ఇతర కార్యము, న్యాయస్థాన ధిక్కారమువలె శిక్షించబడవలెనను అర్థము గర్భితమై యున్నట్లు అన్వయించబడరాదు.

అధీనస్థ న్యాయస్థానముల ధిక్కారములను శిక్షించుటకు ఉన్నత న్యాయస్థానమునకు అధికారము.

10. ప్రతి ఒక ఉన్నత న్యాయస్థానము, తమపట్ల జరిగిన ధిక్కారముల విషయములో తాము కలిగియుండి వినియోగించునటువంటి అధికారితను, అధికారములను మరియు ప్రాధికారమును, అదే ప్రక్రియ మరియు పద్ధతి ప్రకారము తమ అధీనస్థ న్యాయస్థానములపట్ల జరిగిన ధిక్కారముల విషయములో కలిగియుండవలెను మరియు వినియోగించవలెను:

1860 లోని 45.

అయితే, అట్టి ధిక్కారము, భారత శిక్షాస్మృతి క్రింద శిక్షించదగిన అపరాధమైనయెడల, ఏదేని ఉన్నత న్యాయస్థానము తమ అధీనస్థ న్యాయస్థానము పట్ల ధిక్కారము జరిగినట్లు చెప్పబడినట్లయితే ఆ ధిక్కారమును సంజ్ఞానము చేయరాదు.

అధికారిత వెలుపల జరిగిన అపరాధములను మరియు ఉన్నట్లు కనుగొనబడిన అపరాధులను విచారణ చేయుటకు ఉన్నత న్యాయస్థానమునకు అధికారము.

11. ధిక్కారము న్యాయస్థానపు అధికారితయొక్క స్థానిక హద్దులలోపల గాని లేక వెలుపలగాని చేయబడినదని చెప్పినప్పటికిని, మరియు ధిక్కారమునకు దోషి అయినట్లు చెప్పబడిన వ్యక్తి అట్టి హద్దులలోపల లేక వెలుపల ఉన్నప్పటికిని, తమ లేక తమకు అధీనస్థమైన ఏదైన న్యాయస్థాన ధిక్కారమును పరిశీలించుటకు లేక విచారించుటకు ఉన్నత న్యాయస్థానము అధికారిత కలిగియుండును.

12. (1) ఈ చట్టములో లేక ఏదైన ఇతర శాసనములో అభివ్యక్త నిబంధనలు వేరు విధముగా ఉన్ననే తప్ప, న్యాయస్థాన ధిక్కారము ఆరుమాసముల దాకా ఉండగల సాధారణ కారావాసముతోగాని, రెండు వేల రూపాయల దాకా ఉండగల జుర్మానాతోగాని లేక ఈ రెండింటితోగాని శిక్షింపదగియుండును: న్యాయస్థాన ధిక్కారమునకు శిక్ష.

అయితే నిందితుడు, న్యాయస్థానము తృప్తిచెందునట్లు క్షమాపణ వేడు కొనిన మీదట, ఉన్మోచన చేయబడవచ్చును లేక ఒసగబడిన శిక్ష పరిహరింపబడ వచ్చును.

<u>విశదీకరణ</u>:- నిందితుడు క్షమాపణ సద్భావముతో వేడుకొనినచో అది అసమగ్రమను లేక షరతుతోకూడినదను ఆధారముపై మాత్రమే దానిని త్రోసివేయ రాదు.

(2) తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనములో ఏమియున్నప్పటికిని, ఏ న్యాయస్థానముగాని, తమపట్ల లేక తమ అధీనస్థ న్యాయ స్థానముపట్ల జరిగిన ఏదైన ధిక్కారమునకు ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దిష్టపరచ బడిన దండనకు మించిన దండన విధించరాదు.

(3) ఈ పరిచ్ఛేదములో ఏమియున్నప్పటికిని, ఒక వ్యక్తి సివిలు ధిక్కారము చేసినట్లు నిష్కర్షచేయబడినచో న్యాయస్థానము ఆ జుర్మానా విధింపు న్యాయోద్దేశములను తీర్చలేదనియు, కారావాస దండన ఆవశ్యకమనియు భావించినచో, అతనికి సాధారణ కారావాస శిక్షకు దండనోత్తరువు నొసగుటకు బదులుగా, తాము సబబని తలచునట్లు ఆరు మాసములకు మించనట్టి కాలావధికి సివిలు కారావాసములో అతడు నిరోధించబడవచ్చునని ఆదేశించవచ్చును.

(4) ఒక న్యాయస్థానమునకు ఇచ్చిన ఏదైన వచనము విషయములో న్యాయస్థాన ధిక్కారము చేసినట్లు నిష్కర్షచేయబడిన వ్యక్తి ఒక కంపెనీ అయిన యెడల, ఆ ధిక్కారము జరిగినపుడు, ఆ కంపెనీ బాధ్యత లేక ఆ కంపెనీ వ్యాపార నిర్వహణ భారమునువహించి దానికి బాధ్యుడైయుండిన ప్రతియొక వ్యక్తియు మరియు ఆ కంపెనీయు ధిక్కారము చేసినట్లు భావించవలెను మరియు న్యాయస్థానపు అనుజ్ఞతో శిక్షను, అట్టి ప్రతియొక వ్యక్తిని సివిలు కారాగారములో నిరోధించుట ద్వారా, అమలుపరచవలెను:

అయితే అట్టి ఎవరేని వ్యక్తి, తనకు తెలియకుండ ఆ ధిక్కారము జరిగినదని గాని అట్లు జరగకుండా ఉండుటకు తగు జాగ్రత్తనంతయు తాను తీసికొనినట్లుగాని రుజువు చేసినచో ఈ ఉపపరిచ్ఛేదములో నున్నదేదియు అతనిని అట్టి ఏ శిక్షకును పాత్రునిచేయదు.

(5) ఉపపరిచ్ఛేదము (4)లో ఏమియున్నప్పటికిని, అందులో నిర్దేశింప బడిన న్యాయస్థాన ధిక్కారము ఒక కంపెనీ చేసియుండి, ఆ ధిక్కారము ఆ కంపెనీ యొక్క ఎవరైన డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి సమ్మతితో లేక మౌనానుకూలతతో జరిగినదని, లేక అతనిపై ఆరోపించదగిన ఏదైన నిర్లక్ష్యము వలన ఆ ధిక్కారము జరిగినదని రుజువైనయెడల, ఆ డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారిని సివిలు కారాగారములో నిరోధించుట ద్వారా శిక్షను అమలుపరచవచ్చును.

<u>విశదీకరణ</u>:- (4)వ మరియు (5)వ ఉపపరిచ్ఛేదముల నిమిత్తము,—

(ఎ) "కంపెనీ" అనగా ఏదైన నిగమనికాయము అని అర్థము మరియు ఈ పదపరిధిలో ఫర్మ్ లేక వ్యక్తుల ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బి) ఫర్మ్‌కు సంబంధించి "డైరెక్టరు" అనగా, ఫర్మ్‌లోని భాగస్వామి అని అర్థము.

కొన్ని సందర్భములలో ధిక్కారములు శిక్షించరానివై ఉండుట.

"13. తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనములో ఏమియున్నప్పటికినీ,-

(ఎ) ఏ న్యాయస్థానముగాని ఈ చట్టము క్రింద న్యాయపాలన కాలక్రమంలో గణనీయంగా జోక్యము చేసుకొను లేదా గణనీయముగా జోక్యము చేసుకొనుటకు అవకాశమేర్పడునట్టి స్వభావము న్యాయస్థాన ధిక్కారమునందు ఏర్పడగలదని సంతృప్తిచెందిననే తప్ప న్యాయస్థాన ధిక్కారమునకు శిక్షను విధించరాదు;

(బి) ఏ న్యాయస్థానముగాని ఈ చట్టము క్రింద న్యాయస్థాన ధిక్కారము కొరకు ఏదేని ప్రొసీడింగులో చెల్లదగు ప్రతివాదముగా నిజమును సమర్థించుకొనుటలో ప్రజాహితము కలిగియున్నదని మరియు సదరు ప్రతివాదమును చేయుట న్యాయోచితమైనదనియు తృప్తిచెందినయెడల దానిని అనుమతించవచ్చును.".

సర్వోన్నత న్యాయస్థానము లేక ఉన్నత న్యాయస్థానము సముఖమున ధిక్కారము జరిగినపుడు ప్రక్రియ.

14. (1) సర్వోన్నత న్యాయస్థానము లేక ఉన్నత న్యాయస్థానము, తమ సమక్షములో లేక ఆకర్ణించుచుండగా ఒక వ్యక్తి ధిక్కారము చేసినాడని చెప్పినపుడు లేక తమ అవలోకనపై అట్లని తోచినపుడు, న్యాయస్థానము అట్టి వ్యక్తిని అభిరక్షలో నిరోధించునట్లు చేయవచ్చును, మరియు న్యాయస్థానము లేచుటకు పూర్వము ఎప్పుడైనను, అదే దినమున, లేక అటు తరువాత సాధ్యమైనంత త్వరలో,--

(ఎ) అతనిపై ఆరోపించబడిన ధిక్కారమును గూర్చి వ్రాతమూలకముగా అతనికి తెలియునట్లు చేయవలెను;

(బి) ఆరోపణకు ప్రతివాదము చేసుకొనుటకు అతనికి అవకాశము నొసగవలెను;

(సి) ఆవశ్యకమైనట్టి లేక ఆ వ్యక్తి ఒసగునట్టి సాక్ష్యమును తీసికొని అతనిని ఆకర్ణించిన పిమ్మట, తక్షణమేగాని లేక వాయిదా తరువాతగాని, ఆరోపణ విషయమును నిర్ధారించుటకు పూనుకొనవలెను; మరియు

(డి) అట్టి వ్యక్తిని శిక్షించుటకు లేక ఉన్మోచన చేయుటకు న్యాయ సంగతమైనట్టి ఉత్తరువును చేయవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమియున్నప్పటికిని, ఆ ఉపపరిచ్ఛేదము క్రింద ధిక్కారము ఆరోపించబడిన వ్యక్తి, మౌఖికముగాగాని వ్రాతమూలకముగాగాని ఎవరి సమక్షములో లేక ఆకర్ణనలో ఆ అపరాధము చేయబడినట్లు చెప్పబడినదో ఆ న్యాయాధీశుడు లేక న్యాయాధీశులు కానట్టి మరొక న్యాయాధీశునిచే అతనిపై గల ఆరోపణ విచారణ జరుపబడవలెనని దరఖాస్తు చేసినయెడల మరియు అట్లు చేయుట ఆచరణ సాధ్యమని మరియు సముచిత న్యాయపాలన దృష్ట్యా ఆ దరఖాస్తును అనుమతించవలెనని న్యాయస్థానము అభిప్రాయపడినపుడు, దాని విచారణ విషయములో జారీచేయుట సబబని అతడు భావించినట్టి ఆదేశముల కొరకై ముఖ్య న్యాయమూర్తి సమక్షమున కేసు సంగతుల కథనముతోపాటు ఆ విషయము ఉంచబడునట్లు చేయవలెను.

(3) ఏదైన ఇతర శాసనములో ఏమియున్నప్పటికిని, ఎవరి సమక్షములో లేక ఆకర్ణనలో ఆ అపరాధము చేయబడినట్లు చెప్పబడినదో ఆ న్యాయాధీశుడు లేక న్యాయధీశులుకానట్టి న్యాయధీశునిచే, ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఈయబడిన ఆదేశము ననుసరించి, ఉపపరిచ్ఛేదము (1) క్రింద ధిక్కారము ఆరోపించబడిన వ్యక్తిని గూర్చి చేయబడిన ఏదైన విచారణలో, ఎవరి సమక్షములో లేక ఆకర్ణనలో

(ఎ) "కంపెనీ" అనగా ఏదైన నిగమనికాయము అని అర్థము మరియు ఈ పదపరిధిలో ఫర్మ్ లేక వ్యక్తుల ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బి) ఫర్మ్‌కు సంబంధించి "డైరెక్టరు" అనగా, ఫర్మ్‌లోని భాగస్వామి అని అర్థము.

కొన్ని సందర్భములలో ధిక్కారములు శిక్షించరానివై ఉండుట.

"13. తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనములో ఏమియున్నప్పటికినీ,-

(ఎ) ఏ న్యాయస్థానముగాని ఈ చట్టము క్రింద న్యాయపాలన కాలక్రమంలో గణనీయంగా జోక్యము చేసుకొను లేదా గణనీయముగా జోక్యము చేసుకొనుటకు అవకాశమేర్పడునట్టి స్వభావము న్యాయస్థాన ధిక్కారమునందు ఏర్పడగలదని సంతృప్తిచెందిననే తప్ప న్యాయస్థాన ధిక్కారమునకు శిక్షను విధించరాదు;

(బి) ఏ న్యాయస్థానముగాని ఈ చట్టము క్రింద న్యాయస్థాన ధిక్కారము కొరకు ఏదేని ప్రొసీడింగులో చెల్లదగు ప్రతివాదముగా నిజమును సమర్థించుకొనుటలో ప్రజాహితము కలిగియున్నదని మరియు సదరు ప్రతివాదమును చేయుట న్యాయోచితమైనదనియు తృప్తిచెందినయెడల దానిని అనుమతించవచ్చును.".

సర్వోన్నత న్యాయస్థానము లేక ఉన్నత న్యాయస్థానము సముఖమున ధిక్కారము జరిగినపుడు ప్రక్రియ.

14. (1) సర్వోన్నత న్యాయస్థానము లేక ఉన్నత న్యాయస్థానము, తమ సమక్షములో లేక ఆకర్ణించుచుండగా ఒక వ్యక్తి ధిక్కారము చేసినాడని చెప్పినపుడు లేక తమ అవలోకనపై అట్లని తోచినపుడు, న్యాయస్థానము అట్టి వ్యక్తిని అభిరక్షలో నిరోధించునట్లు చేయవచ్చును, మరియు న్యాయస్థానము లేచుటకు పూర్వము ఎప్పుడైనను, అదే దినమున, లేక అటు తరువాత సాధ్యమైనంత త్వరలో,—

(ఎ) అతనిపై ఆరోపించబడిన ధిక్కారమును గూర్చి వ్రాతమూలకముగా అతనికి తెలియునట్లు చేయవలెను;

(బి) ఆరోపణకు ప్రతివాదము చేసుకొనుటకు అతనికి అవకాశము నొసగవలెను;

(సి) ఆవశ్యకమైనట్టి లేక ఆ వ్యక్తి ఒసగునట్టి సాక్ష్యమును తీసికొని అతనిని ఆకర్ణించిన పిమ్మట, తక్షణమేగాని లేక వాయిదా తరువాతగాని, ఆరోపణ విషయమును నిర్ధారించుటకు పూనుకొనవలెను; మరియు

(డి) అట్టి వ్యక్తిని శిక్షించుటకు లేక ఉన్మోచన చేయుటకు న్యాయసంగతమైనట్టి ఉత్తరువును చేయవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమియున్నప్పటికిని, ఆ ఉపపరిచ్ఛేదము క్రింద ధిక్కారము ఆరోపించబడిన వ్యక్తి, మౌఖికముగాగాని వ్రాతమూలకముగాగాని ఎవరి సమక్షములో లేక ఆకర్ణనలో ఆ అపరాధము చేయబడినట్లు చెప్పబడినదో ఆ న్యాయాధీశుడు లేక న్యాయాధీశులు కానట్టి మరొక న్యాయాధీశునిచే అతనిపై గల ఆరోపణ విచారణ జరుపబడవలెనని దరఖాస్తు చేసినయెడల మరియు అట్లు చేయుట ఆచరణ సాధ్యమని మరియు సముచిత న్యాయపాలన దృష్ట్యా ఆ దరఖాస్తును అనుమతించవలెనని న్యాయస్థానము అభిప్రాయపడినపుడు, దాని విచారణ విషయములో జారీచేయుట సబబని అతడు భావించినట్టి ఆదేశముల కొరకై ముఖ్య న్యాయమూర్తి సమక్షమున కేసు సంగతుల కథనముతోపాటు ఆ విషయము ఉంచబడునట్లు చేయవలెను.

(3) ఏదైన ఇతర శాసనములో ఏమియున్నప్పటికిని, ఎవరి సమక్షములో లేక ఆకర్ణనలో ఆ అపరాధము చేయబడినట్లు చెప్పబడినదో ఆ న్యాయాధీశుడు లేక న్యాయాధీశులుకానట్టి న్యాయాధీశునిచే, ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఈయబడిన ఆదేశము ననుసరించి, ఉపపరిచ్ఛేదము (1) క్రింద ధిక్కారము ఆరోపించబడిన వ్యక్తిని గూర్చి చేయబడిన ఏదైన విచారణలో, ఎవరి సమక్షములో లేక ఆకర్ణనలో

ఆ అపరాధము చేయబడినట్లు చెప్పబడినదో ఆ న్యాయాధీశుడు లేక న్యాయాధీశులు సాక్షిగా వచ్చుట అవశ్యకముకాదు మరియు ఉపపరిచ్ఛేదము (2) క్రింద ముఖ్య న్యాయమూర్తి సమక్షములో ఉంచబడిన కథనము ఆ కేసులో సాక్ష్యముగా ఎంచబడ వలెను.

(4) ఆరోపణను నిర్ధారించుట జరుగుచుండగా, న్యాయస్థానము ఈ పరిచ్ఛేదము క్రింది ధిక్కారము ఆరోపించబడిన వ్యక్తిని తాను నిర్దిష్టపరచునట్టి అభిరక్షలో నిరోధించబడవలెనని ఆదేశించవచ్చును:

అయితే బాండులో పేర్కొనబడిన సమయమున మరియు ఆ స్థలము వద్ద హాజరగుదునను మరియు న్యాయస్థానముచే అన్యథా ఆదేశించబడునంతవరకు అట్లు హాజరగుచుందునను షరతుతో న్యాయస్థానము సరిపోవునని తలచునట్టి డబ్బు మొత్తమునకు హామీదార్లతోగాని హామీదార్లు లేకుండ గాని ఆరోపిత వ్యక్తి బాండును వ్రాసి ఇచ్చిన మీదట అతడు జామీనుపై విడుదల చేయబడవలెను:

అంతేకాక న్యాయస్థానము, తాను సబబని తలచినచో, అట్టి వ్యక్తి నుండి జామీను తీసుకొనుటకు బదులుగా, పైన చెప్పబడినట్లు అతని హాజరుకు హామీదార్లు లేకుండ బాండును వ్రాసి ఇచ్చిన మీదట అతనిని ఉన్మోచితుని చేయ వచ్చును.

15. (1) 14వ పరిచ్ఛేదములో నిర్దేశించబడిన ధిక్కారముకానట్టి క్రిమినలు ధిక్కారము విషయములో, సర్వోన్నత న్యాయస్థానము లేక ఉన్నత న్యాయస్థానము తమంతతాముగా గాని లేక-- ఇతర కేసులలో సంజ్ఞానము లేక క్రిమినలు ధిక్కారము.

(ఎ) అడ్వొకేటు-జనరలుచే, లేక

(బి) అడ్వొకేటు-జనరలు యొక్క వ్రాతమూలకమైన సమ్మతితో, ఎవరైన ఇతర వ్యక్తిచే, లేక

(సి) ఢిల్లీ సంఘ రాజ్యక్షేత్రపు ఉన్నత న్యాయస్థానమునకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ విషయమున నిర్దిష్టపరచునట్టి న్యాయాధికారి లేక అట్టి న్యాయాధికారి యొక్క వ్రాతమూలకమైన సమ్మతితో ఎవరైన ఇతర వ్యక్తిచే గాని

చేయబడిన ప్రతిపాదనపై చర్యతీసికొనవచ్చును.

(2) అధీనస్థ న్యాయస్థానము యొక్క ఏదైన క్రిమినలు ధిక్కారము విషయములో, ఉన్నత న్యాయస్థానము, అధీనస్థ న్యాయస్థానముచే తమకు చేయబడిన నిర్దేశముపైగాని లేక అడ్వొకేటు-జనరలుచే గాని లేక, ఒక సంఘ రాజ్యక్షేత్రమునకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, ఈ విషయమున నిర్దిష్టపరచునట్టి న్యాయాధికారిచేగాని చేయబడిన ప్రతిపాదనపై చర్యతీసికొనవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతియొక ప్రతిపాదనలో లేక నిర్దేశములో ఏ ధిక్కారము ఆరోపిత వ్యక్తి చేసినట్లు చెప్పబడినదో దానిని నిర్దిష్ట పరచవలెను.

విశదీకరణ:- ఈ పరిచ్ఛేదములో "అడ్వొకేటు-జనరలు" అను పదబంధము

(ఎ) సర్వోన్నత న్యాయస్థానమునకు సంబంధించి, అటార్నీ-జనరలు లేక సొలిసిటరు-జనరలు;

(బి) ఉన్నత న్యాయస్థానమునకు సంబంధించి, ఏ రాజ్యము లేక రాజ్యముల కొరకు ఆ ఉన్నత న్యాయస్థానము స్థాపించబడినదో ఆ రాజ్యము లేక రాజ్యముల అడ్వొకేటు-జనరలు;

(సి) న్యాయిక కమీషనరు న్యాయస్థానమునకు సంబంధించి, కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, ఈ విషయమున నిర్దిష్టపరచు నట్టి న్యాయాధికారి;

అని అర్థము.

న్యాయాధీశుడు, మేజిస్ట్రేటు లేక న్యాయికముగా వ్యవహరించు చున్న ఇతర వ్యక్తిచే ధిక్కారము.

16. (1) తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనపు నిబంధనలకు లోబడి, ఒక న్యాయాధీశుడు, మేజిస్ట్రేటు లేక న్యాయికముగా వ్యవహరించుచున్న ఇతర వ్యక్తి, తన న్యాయస్థానము యొక్క లేక ఏదైన ఇతర న్యాయస్థానము యొక్క ధిక్కారమునకు ఎవరైన ఇతర వ్యక్తి పాత్రుడై ఉండు రీతిలోనే పాత్రుడై ఉండును మరియు ఈ చట్టపు నిబంధనలు, సాధ్యమైనంతవరకు, ఆ ప్రకారము వర్తించవలెను.

(2) ఈ పరిచ్ఛేదములోనున్నదేదియు, అధీనస్థ న్యాయస్థానము యొక్క ఉత్తరువు లేక తీర్పుపై అట్టి న్యాయాధీశుడు, మేజిస్ట్రేటు లేక ఇతర వ్యక్తి సమక్షమున పెండింగులో ఉన్న అపీలులోగాని పునరీక్షణలోగాని ఒక అధీనస్థ న్యాయస్థానమునకు సంబంధించి, ఆ న్యాయాధీశునిచే మేజిస్ట్రేటుచే లేక న్యాయికముగా వ్యవహరించుచున్న ఇతర వ్యక్తిచే చేయబడిన ఏవైన పరిశీలనలకు లేక రిమార్కులకు వర్తించదు.

సంజ్ఞానము చేసిన తరువాత ప్రక్రియ.

17. (1) 15వ పరిచ్ఛేదము క్రింది ప్రతి ఒక చర్యను గూర్చిన నోటీసు, న్యాయస్థానము రికార్డు చేయవలసిన కారణములనుబట్టి అన్యథా ఆదేశించిననే తప్ప, ఆరోపిత వ్యక్తికి వ్యక్తిగతముగా తామీలు చేయబడవలెను.

(2) నోటీసుకు,--

(ఎ) ప్రతిపాదనపై ప్రారంభించబడిన చర్యల విషయములో, వేటిపై అట్టి ప్రతిపాదన చేయబడినదో ఆ అఫిడవిట్లు, నకళ్లు ఏవైన ఉన్నచో, వాటితోపాటు ప్రతిపాదన నకలును; మరియు

(బి) అధీనస్థ న్యాయస్థానముచే చేయబడిన నిర్దేశముపై ప్రారంభించబడిన చర్యల విషయములో, ఆ నిర్దేశపు నకలును,

జతపరచవలెను.

(3) న్యాయస్థానము, 15వ పరిచ్ఛేదము క్రింద ఆరోపిత వ్యక్తి పరారు కానున్నాడని లేక నోటీసు తామీలు అగుటను తప్పించుకొనున్నాడని, తాను తృప్తి చెందినచో, తాను యుక్తమని భావించునట్టి విలువ లేక ఆ మొత్తము మేరకు అతని ఆస్తిని జప్తుచేయుటకు ఉత్తరువు చేయవచ్చును.

(4) ఉపపరిచ్ఛేదము (3) క్రింద జరుగు ప్రతి ఒక జప్తు డబ్బు చెల్లించుటక్కై డిక్రీని అమలుపరచుటలో ఆస్తిని జప్తుచేయుట కొరకు సివిలు ప్రక్రియా స్మృతి, 1908లో నిబంధించబడిన రీతిలో అమలు చేయబడవలెను; మరియు అట్లు జప్తుచేసిన తరువాత, ఆరోపిత వ్యక్తి హాజరై న్యాయస్థానము తృప్తిచెందునట్లు తాను పరారు కాలేదని లేక నోటీసు తామీలు అగుటను తప్పించుకొనలేదని నిరూపించినచో, న్యాయస్థానము ఖర్చులను గూర్చి లేక అన్యథా తాను సబబని తలచునట్టి నిబంధనలప్కై జప్తు నుండి అతని ఆస్తిని విడుదల చేయుటకు ఉత్తరువు చేయవచ్చును. 1908 లోని 5.

(5) 15వ పరిచ్ఛేదము క్రింద ధిక్కారము ఆరోపించబడిన ఏ వ్యక్తి అయినను తన ప్రతివాదమును బలపరచుచు ఒక అఫిడవిట్టును ఫైలు చేయవచ్చును, మరియు న్యాయస్థానము, ఆరోపణ విషయమున ఫైలు చేయబడిన అఫిడవిట్లపై గాని లేక ఆవశ్యకమైనటువంటి అదనపు సాక్ష్యమును తీసుకొనిన తరువాత గాని నిర్ధారణ చేయవచ్చును, మరియు ఆ కేసులో న్యాయమునుబట్టి ఉత్తరువు చేయవచ్చును.

18. (1) 15వ పరిచ్ఛేదము క్రింద క్రిమినలు ధిక్కారమును గూర్చిన ప్రతి ఒక కేసు ఇద్దరు న్యాయాధీశులకు తక్కువకాని న్యాయపీఠముచే ఆకర్షించబడి నిర్ధారణ చేయబడవలెను. క్రిమినలు ధిక్కారముల కేసులలో ఆకర్షన న్యాయ పీఠములచే జరుపబడుట.

(2) న్యాయిక కమీషనరు న్యాయస్థానమునకు ఉపపరిచ్ఛేదము (1) వర్తించదు.

19. (1) ధిక్కారమును శిక్షించుటకు తన అధికారితను వినియోగించుటలో ఉన్నత న్యాయస్థానము యొక్క ఏదైన ఉత్తరువు లేక నిర్ణయముపై,— అపీళ్ళు.

(ఎ) ఆ ఉత్తరువు లేక నిర్ణయము, ఏకైక న్యాయాధీశునిదైనపుడు న్యాయస్థానము యొక్క ఇద్దరు న్యాయాధీశులకు తక్కువకాని న్యాయపీఠమునకు,

(బి) ఆ ఉత్తరువు లేక నిర్ణయము న్యాయపీఠమునదైనపుడు, సర్వోన్నత న్యాయస్థానమునకు;

అపీలు చేయుటకు హక్కు ఉండును:

అయితే ఆ ఉత్తరువు లేక నిర్ణయము ఏదైన సంఘ రాజ్యక్షేత్రము లోని న్యాయిక కమీషనరు న్యాయస్థానమునదైనపుడు, అట్టి అపీలు సర్వోన్నత న్యాయస్థానమునకు చేయదగి ఉండును.

(2) ఏదైన అప్పీలు పెండింగులో ఉండగా, అపీలు న్యాయస్థానము—

(ఎ) ఏ శిక్ష లేక ఉత్తరువు యొక్క అమలుపై అపీలు చేయబడినదో అది నిలిపి వేయబడవలెనని,

(బి) అపీలుదారు పరిరోధమునందున్నచో, అతడు జామీనుపై విడుదల చేయబడవలెనని; మరియు

(సి) అపీలుదారు తన ధిక్కారమును క్షాళన చేసుకోనప్పటికిని అపీలు ఆకర్ణించబడవలెనని;

ఉత్తరువు చేయవచ్చును.

(3) అపీలు ఫైలు చేయదగిన ఏదైన ఉత్తరువు ద్వారా వ్యథితుడైన ఎవరైన వ్యక్తి, తాను అపీలుచేయ నుద్దేశించుచున్నానని ఉన్నత న్యాయస్థానమును తృప్తిపరచినచో, ఉన్నత న్యాయస్థానము ఉపపరిచ్ఛేదము (2) ద్వారా ఒసగబడిన అధికారములన్నింటినిగాని వాటిలో దేనినైనను గాని వినియోగించవచ్చును.

(4) ఏ ఉత్తరువుపై అపీలు చేయబడినదో ఆ ఉత్తరువు తేదీ నుండి--

(ఎ) ఉన్నత న్యాయస్థాన న్యాయపీఠమునకు అపీలు చేయు సందర్భములో ముప్పది దినముల లోపల;

(బి) సర్వోన్నత న్యాయస్థానమునకు అపీలుచేయు సందర్భములో అరువది దినములలోపల;

ఉపపరిచ్ఛేదము (1) క్రింద అపీలు ఫైలు చేయబడవలెను.

ధిక్కారములను గూర్చిన చర్యలకై కాల పరిమితులు.

20. ఏ న్యాయస్థానముగాని ధిక్కారమునకైన ఏదైన చర్యలను తమంత తాముగా గాని అన్యథా గాని ఆ ధిక్కారము జరిగినదని చెప్పబడిన తేదీ నుండి ఒక సంవత్సరము కాలావధి ముగిసిన తరువాత ప్రారంభించరాదు.

చట్టము న్యాయ పంచాయతీలకు లేక ఇతర గ్రామ న్యాయస్థానములకు వర్తించ కుండుట.

21. న్యాయపాలనకై ఏ శాసనము క్రిందనైనను స్థాపించబడిన, ఏ పేరుతో పిలువబడినవైనను, న్యాయ పంచాయితీల లేక ఇతర గ్రామ న్యాయస్థానముల ధిక్కారమునకు సంబంధించి, ఈ చట్టములో నున్నదేదియు వర్తించదు.

ధిక్కారమునకు సంబంధించిన ఇతర శాసనములకు-చట్టము అదనముగా నుండుట, మరియు న్యూనపరచునవి కాకుండుట.

22. ఈ చట్టపు నిబంధనలు, న్యాయస్థాన ధిక్కారమునకు సంబంధించిన ఏదైన ఇతర శాసనపు నిబంధనలకు అదనముగా ఉండును, మరియు వాటిని న్యూనపరచునవి కాకుండును.

నియమములను చేయుటకు సర్వోన్నత న్యాయస్థానము మరియు ఉన్నత న్యాయస్థానములకు అధికారము.

23. సర్వోన్నత న్యాయస్థానము లేక, సందర్భానుసారముగా ఏదైన ఉన్నత న్యాయస్థానము దాని ప్రక్రియకు సంబంధించి ఏదైన విషయము కొరకు, ఈ చట్టమునకు అననుగుణముగా లేకుండునట్టి నియమములను చేయవచ్చును.

రద్దు. 1952 లోని 32.

24. న్యాయస్థాన ధిక్కార చట్టము, 1952ను ఇందుమూలముగా రద్దు చేయడమైనది.

*****